క్లుప్తంగా

ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడిగా యాదయ్య

గుర్రంపోడు : మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలానికి చెందిన పోలేని యాదయ్య నియమితులయ్యారు. ఈ మేరకు తనకు జిల్లా కమిటీ ఆదివారం నిర్వహించిన సమావేశంలో నియామకపత్రం అందించినట్లు తెలిపారు. 15ఏళ్లుగా ఏఎమ్మార్పీఎస్ నాయకుడిగా పలుమార్లు మండల అధ్యక్షపదవితోపాటు, సాగర్ నియోజకవర్గ కో ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. ఎమ్మార్పీఎస్ మాదిరిగా ఎంఎస్పీని జిల్లాలో బలోపేతం చేస్తానని యాదయ్య తెలిపారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజయేందర్‌రెడ్డి

డిండి : మండల పరిధిలోని ఖానాపూర్‌లో లయన్స్ క్లబ్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఆదివారం సర్పంచ్ విజయేందర్‌రెడ్డి చేతుల మీదుగా వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్, నర్సారెడ్డి, మురళీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి రాంరెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

డిండి : మండల కేంద్రంలోని హరిహర క్షేత్ర అయ్యప్ప ఆలయంలో స్థానిక ఎంపీటీసీ ఏటి. రాధిక, దేవరకొండ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వారికి మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్దెనిమిది పడిమెట్లపై జ్యోతిని వెలిగించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులను అన్నదాన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిరావు, శ్రీనువాసులు, వెంకటయ్య, రామకృష్ణ, మల్లేష్, వెంకటయ్య, రాంబాబు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల మానస విహార్ కాలనీ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023–2025 సంవత్సరానికి మానస విహార్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఎస్.చక్రపాణి తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా ఎస్.చక్రపాణి, అధ్యక్షుడిగా ఆర్.నీలంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.లక్ష్మణాచారి, కార్యదర్శిగా ఆర్.నాగేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా ఆర్.కిరణ్, సభ్యులుగా కె.మీనారెడ్డి, సీహెచ్.సతీష్‌కుమార్ ఎన్నికైనట్లు వారు తెలిపారు.

సోలార్ లైట్ల అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురం గ్రామానికి ఎల్‌బీసీ క్లబ్ మెంబర్లు కొప్పోజు సూర్యనారాయణ, పొదిల ఏడుకొండలు, హనుమంతరావు రూ.75వేల విలువ గల సోలార్ లైట్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఎంపీటీసీ చీకూరి రాజారావు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



ఆదర్శ రైతులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆదర్శ రైతులు సుంకర శ్రీరాంమ్మూర్తి, నామా సత్యనారాయణప్రసాద్, సిరికొండ బుచ్చయ్య, బాణోతు రాజేశ్వరీ, కట్టా చంద్రారెడ్డి, కొణతం సైదిరెడ్డి, రవీందర్‌రెడ్డి, కోటయ్యలను శాలువాలతో సత్కరించారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, సభ్యులు సుంకర క్రాంతికుమార్, జిలకర రామస్వామి, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, యూసఫ్, రైతులు వెంకటేశ్వర్లు, కల్పన, మోహన్‌చంద్ర తదితరులున్నారు.

అస్తవ్యస్తంగా మురుగుకాల్వలు

- చెత్తాచెదారంతో నిండిన డ్రెయినేజీలు
- వీధుల్లో పారుతున్న మురుగు
- సకాలంలో పూడికతీయాలని కోరుతున్న ప్రజలు



బెజ్జికల్ పంచాయతీలో కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండిన డ్రెయినేజీ



మాటూర్‌లో అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ

త్రిపురారం : మండలంలోని నూతన గ్రామ పంచాయతీలతో పాటు పాత గ్రామాలు, తండాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. డ్రెయినేజీలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయాయి. దీంతో మురుగు నీరంతా ముందుకెళ్లకుండా వీధుల్లో, రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

దోమలకు నిలయంగా మురుగు కాల్వలు

గ్రామాలు, తండాల్లో ఇళ్ల నుంచి వచ్చిన వాడుక నీరు డ్రెయినేజీల్లో చేరి ముందుకుపోవడంతో మురుగు ఎక్కడికక్కడే నిలిచిపోయి దోమలకు నిలయంగా మారుతున్నాయని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీనికి తోడు చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్ల వంటి వ్యర్థ పదార్థాలు తోడు కావడంతో మురుగు నీరు పారుదలకాక దోమలు వృద్ధి చెందుతున్నాయని గ్రామాలు, తండాల్లోని ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల విజృంభనతో రాత్రి సమయంలో కంటి మీద కునుకులేకుండా పోతుందని వాపోతున్నారు. దోమల వల్ల విషజ్వరాలు సోకి ఆస్పత్రుల్లో చేరి ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మురుగు నీరు పారుదల అయ్యేలా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

దోమలు వృద్ధి చెందుతున్నాయి



మండల వ్యాప్తంగా గ్రామాలు, తండాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగుకాల్వలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి వీధులు మురుగు పారుతుంది. అలాగే డ్రెయినేజీల్లో నీరు నిల్వ ఉండి దోమలకు నిలయాలుగా మారాయి. డ్రెయినేజీల్లో వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి. ఫిర్యాదు చేసినా అధికారులు పటిచుకోవడం లేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి.

\- కసిరెడ్డి నరేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు, త్రిపురారం

సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం

డ్రెయినేజీల్లో పూడికతీతపై నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నాం. గ్రామాల్లో పర్యటించి డ్రెయినేజీలపై దృష్టి పెడుతాం. ఎక్కడైన మురుగు నీరు పారుదల కాకపోతే వెంటనే ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. డ్రెయినేజీల్లో దుర్గంధం రాకుండా బ్లీచింగ్ చల్లించాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చాం. పాస్టిక్ వ్యర్థాలు డ్రెయినేజీల్లో వేయకుండా ప్రజలు సహకరించాలి.

\- ఎంపీఓ దూపాటీ భిక్షంరాజ్, త్రిపురారం

క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకోవాలి



దుబ్బతండాలో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు

మాడుగులపల్లి : క్రైస్తవులంతా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జెడ్పీటీసీ పుల్లెంల సైదులు అన్నారు. మండల కేంద్రంలోని బేతేలు ప్రార్థనా మందిరంలో పేద క్రైస్తవులకు ఆదివారం ప్రభుత్వం తరఫున క్రిస్మస్ కానుకలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. క్రైస్తవులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లెంల నర్సింహ, వెంకన్న, మోహన్, ఇమాన్యుయేల్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : క్రీస్మస్ వేడుకల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని విశ్వసపరిచర్య ప్రార్థన మందిరం క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది. ఈ వేడుకల్లో భాగంగా పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈనెల 25న జరగనున్న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా అందించిన దుస్తులతో ప్రత్యేక ప్రార్థనలు కూడా నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమాబాయి, పవన్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

చందంపేట : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం చందంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలో నిర్వహించిన మహాలక్ష్మమ్మ జాతరలో ఎమ్మెల్యే పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాలె నర్సింహారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు బద్యానాయక్, లోకసాని కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

జాతరలో మాజీ ఎమ్మెల్యే..

మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మహాలక్ష్మమ్మ జాతరలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్, వడ్త్య రమేశ్‌నాయక్‌లు మహాలక్ష్మమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వయ్య, గోవిందుయాదవ్, పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి



త్రిపురారం : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



హాలియా : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

త్రిపురారం : గామాల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, గ్రామాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు సూచించారు. మండలంలో ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని రెవెన్యూ సిబ్బంది సన్మానించారు.

పదవీ కాలం పొడిగించాలని సర్పంచ్‌ల వినతి

మండలంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో తమ పదవీ కాలం పొడిగించాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో గ్రామాల్లో సమయం సరిపోక ఇబ్బంది పడ్డామని గ్రామాభివృద్ధి కుంటుపడిందని సర్పంచ్‌ల పదవీ కాలం పొడగించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ధనావత్ రతీ, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, ఎంపీపీ గౌరవ సలహదారు శ్రీనివాస్‌రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి సన్మానం

హాలియా : నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డిని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఆది వారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు చీదళ్ల లింగయ్య, ది హాలియా కిరాణ అండ్ జనరల్ మర్చంట్ గౌరవ అధ్యక్షుడు వీరమల్ల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఊర వేణు, సుబ్బారావు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



కొండమల్లేపల్లి : కన్యాకాపరమేశ్వరీ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



పెద్దఅడిశర్లపల్లి : ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి : దేవరకొండ నియోజకవర్గంలోని పెండ్లిపాకల రిజర్వాయర్, నక్కలగండి ప్రాజెక్ట్, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి ఆయకట్టు అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఆంగోతుతండాలోని దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంఏ.సిరాజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, నాయకులు నాయిని మాధవరెడ్డి, సర్పంచ్ రవినాయక్, ఉప సర్పంచులు గంధం సురేష్, గడ్డం శ్రీరాములు, ఊరేనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు సేవలను విస్తృతపర్చాలి

పెద్దఅడిశర్లపల్లి : ఆపదలో ఉన్న వారికి సేవ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు తమ సేవలను విస్తృతపర్చాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో జీఆర్ ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేరేడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామానికి చెందిన చిన్నారి బానోతు సంజన ఇటీవల కాలంలో తల్లిదండ్రులను కోల్పోవడంతో సంజనకు జీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా ఆపదలో ఉన్న వారికి సాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని చిన్న మునిగల్ గ్రామానికి చెందిన బానోతు సునీల్, సంధ్య దంపతులు మృతి చెందారు. కాగా వీరి కుమార్తె సంజన చదువుకు అయ్యే ఖర్చును భరించేందుకు జీఆర్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంజనను చదివించనున్నారు. కాగా ఆదివారం జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికకు ఎమ్మెల్యే బాలునాయక్ చేతులమీదుగా రూ.5వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. బాలిక చదువుకు ముందుకు రావడం పట్ల ఎమ్మెల్యే జీఆర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.

యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా మోహన్



మోహన్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, రాజారమేష్ యాదవ్

మాడుగులపల్లి : కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మాడుగులపల్లి మండలాధ్యక్షుడిగా కేశవాపురం గ్రామానికి చెందిన గనిపల్లి మోహన్ నియమితులయ్యారు. హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజారమేష్ యాదవ్, సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నకిరేకల్: తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 2024–25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నకిరేకల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సునీత ఆదివారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల చేసుకోవాలని కోరారు. వచ్చే నెల 6వ తేదీ దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు అని వివరించారు.

విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి



చేతివృత్తిదారుల వివరాలు నమోదు చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు

మిర్యాలగూడ టౌన్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ యోజనను చేతి వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని పీఎం విశ్వకర్మ యోజన పథకం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ చిలుకూరి శ్యాం, కో కన్వీనర్ చిల్లంచర్ల అభి కోరారు. ఆదివారం పట్టణంలో చేతి వృత్తిదారులతో నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వృత్తి ఆధారిత వారి కోసం విశ్వకర్మ యోజన కార్యక్రమాన్ని ప్రాతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకానికి వడ్రంగి, పడవలతయారీదారులు, కుమ్మరులు, సుత్తి తదితర పరికరాలు తయారుదారులు, తాళాలు తయారు చేసేవారు. బంగారం పనులు చేసేవారు, శిల్పులు, చర్మకారులు, పాదరక్షల తయారుదారులు, గంపలు, చాపలు, చీపుర్లు తయారుదారులు, కొబ్బరి నారతయారుదారులు, నాయిబ్రాహ్మణులు, రజకులు, దర్జీలు, మత్స్యకారులు తదితరులు ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బంటు గిరి, పెదమాం భరత్, నవీన్, అజయ్, యాదగిరిరెడ్డి, రాజీరెడ్డి, అక్షయ్, సాయి పాల్గొన్నారు.

బావుల నడుమ ప్రమాదకర రహదారి



రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న బావులు

పెద్దవూర : మండలంలోని పాల్తీతండా రహదారిపై ఉన్న బావులు ప్రమాదకరంగా మారాయి. ఒకే ప్రదేశంలో బీటీ రహదారికి ఇరువైపులా పెద్ద వ్యవసాయ బావులు ఉన్నాయి. బావులు ఉన్న ప్రదేశంలో రెండు వైపులా ప్రమాదకరమైన మూలమలుపులు ఉండటంతో దగ్గరికి వచ్చేదాకా బావులు ఉన్న విషయం తెలియదు. వాహనం నడిపే డ్రైవర్ ఏమాత్రం ఎమరుపాటు ప్రదర్శించినా నేరుగా బావుల్లో పడిపోయే ప్రమాదం ఉంది. ఈ రహదారిపై నిత్యం పాఠశాల బస్సులు, ట్రాక్టర్లు, లారీలు వెళ్తుంటాయి. అదీగాక రహదారి బీటీ అంచుల దాకా రైతులు భూములను ఆక్రమించి సాగుచేశారు. తంగెళ్లతండా నుంచి పాల్తీతండా వరకు రెండు కిలోమీటర్ల మేర ఏదైనా వాహనం ఎదురుగా వస్తే వెనుకకు వెళ్లాల్సిందే. లేదంటే బోల్తాపడటం ఖాయం. అధికారులు బీటీ రహదారిని వేశారు కాని బావులు ఉన్న ప్రదేశంలో రక్షణ గోడలు మాత్రం ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న బావుల వద్ద రక్షణగోడలు ఏర్పాటుచేసి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.

నేటి నుంచి ఆరాధన మహోత్సవాలు

నాగార్జునసాగర్ : కృష్ణాతీరంలోని జంక్షన్‌వద్దగల పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో సోమ, మంగళవారాల్లో ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నారు. నవగ్రహమండపం, శ్రీలక్ష్మీనరసింహ స్వామిశ్రీమాతాఅనల్నపూర్ణేశ్వరితల్లి, నాగేంద్రస్వామి, సుబ్రమణ్యస్వామి, గోవిందమాంబ సమేత శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి భగవాన్, కాశీనాయనస్వామి ఆలయాలు ఇక్కడనే ఉన్నాయి. సోమవారం మధ్యహ్నం 3గంటలకు పూజాద్రవ్యములతో దేశాలమ్మ గుడి కృష్ణానది నుండి జలబిందెలతో స్వామి వారికి నీళ్లు,సాయంత్రం 6గంటలనుంచి భగవాన్ నాయనస్వామివారి పారాయణం నిర్వహించనున్నారు. రాత్రి 11గంటలకు ఏకనామం 12గంటలకు జ్యోతిప్రజ్వలన, మంగళవారం తెల్లవారుజామున పంచామృతాలతో శ్రీసమర్థసద్గురు కాశీనాయన స్వామి వారికి అభిషేకం ఉదయం 10గంటలకు హోమం,సాయంత్రం 4గంటలకు పల్లకి ఊరేగింపు కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆరాధనోత్సవాలకు హాజరయ్యే భక్తులందరికీ అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు హాజరై స్వామివారి ఆరాధనోత్సవాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీశాల్మలీకంద ఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, ఆరాధన, పుణ్యాహవచనం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతనామావళి, సేవాకాలం, మంగళాసనం కార్యక్రమాలను నిర్వహించారు. ఆరగింపు తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందికి అండగా ఉంటాం

నల్లగొండ: ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం టీఎన్‌జీవోస్ భవనంలో నిర్వహించిన ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ ఆవిర్భావ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో నాయకుడు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి కిరణ్‌కుమార్, శ్రీనివాస్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. రఫీ, రమేష్, ప్రవీణ్‌కుమార్, యాదగిరి, ప్రతాప్‌రెడ్డి, అబ్దుల్లా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేస్తాం



అయోధ్య అంక్షితల కలశాలతో ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు

త్రిపురారం : వచ్చే ఏడాది జనవరి 22న అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడి నుంచి పంపిన అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేస్తామని స్థానిక ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు, బీజేపీ నాయకులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయంలో అయోధ్య నుంచి పంపిన అక్షింతల కలశాలకు వారు ప్రత్యేక పూజలు చేశారు. జనవరి 1తేదీ నుంచి 15 వరకు వీటిని గ్రామగ్రామాన ఇంటింటికీ పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వీహెచ్‌పీ విభాగ్ కార్యదర్శి సుధాకర్, నాయకులు ఉమాకర్‌రెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నిడమనూరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



నాగార్జున సాగర్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

నిడమనూరు : మండలకేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో 2004–05 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన 39మంది విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలుగుల వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ వెంకన్నలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం పూర్వవిద్యార్థులు తమ గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ హెచ్ఎం అలుగుల వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ వెంకన్న ,నాతి శ్రీనివాస్ , ఏ.శ్రీనివాస్ ,రాధాకృష్ణ, మురళీధర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, సక్కుబాయి, రఫియా పూర్వ విద్యార్థులు చల్ల నాగరాజు, యాదేష్, వినయ్, జి.మహేష్, కొమ్మగొనిశ్రీనివాస్, సంజయ్, ఎస్ కే.నజీర్ కే.ఆంజనేయులు, నగేష్, ఎం.సర్వయ్య, ఎండి రఫీ, రవి, రామయ్య, శ్రీనివాస చారీ, సంధ్యారాణి, లక్ష్మి, ఋనిత, నవ్య,బి. శ్వేత, పి.సంధ్య పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : సుమారు 23ఏళ్ల 1998–99బ్యాచ్ పదోతరగతి విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నతపాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత చదువుల కోసం, ఉద్యోగరీత్యా ఎక్కడెక్కడో ఉంటున్నారు. అంతా ఒకదగ్గరకు చేరాలని నిర్ణయించుకొని ఆదివారం విద్యనభ్యసించిన పాఠశాలలో కలిశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అహల్యాలక్ష్మీ, హెచ్ఎం శేషు, బత్తుల గిరి పాల్గొన్నారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు : కూసుకుంట్ల

చండూరు : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై కార్యకర్తలు అధైర్య పడొద్దని, అందరికి అండగా ఉంటామని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం చండూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ప్రాంత అభివృద్ధి కోసం రూ.571 కోట్ల నిధులు ఉన్నాయని, ఆ డబ్బులతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో పాల్వాయి స్రవంతి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, పాటల వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, మంచుకొండ కీర్తి సంజయ్, యాదయ్య, వెంకట్‌రెడ్డి, జానయ్య పాల్గొన్నారు.